# అడవి

డా॥ బోయ జంగయ్య

నాగిరెడ్డిపల్లి దగ్గర ట్రేన్ ఆగింది. స్టేషన్ ఊరుకు దూరంగా వుండడంవల్లా చుట్టూరా చిన్నపాటి అడవి లాగ కనిపించింది. ఆ రైలులోనే వచ్చిన పిచ్చుక తన వెంట ఉన్న కాకితో ''ఇక్కడ మనం దిగిపో వచ్చు'' అంది.

''అడవికే పోదా మంటావా?'' అడి గింది కాకి.

''రెండవ ఆలో చన లేదు. దిగు రైలు కదులతది'' అంది పిచ్చుక.

''అవును పల్లెలు కరువుతో పాడైతే పట్టణాలు కల్మషంతో పాడాయె. ఇక అడివే దిక్కు దిగు'' అంది కాకి.


రెండు పక్షులు రైలు డబ్బాలమీదనుండి ఎగిరి ఓ చెట్టుకొమ్మమీది వాలినయి. కాకి పిచ్చుక వైపు చూస్తు ''ఎక్కడన్న నీటమునుగుదాం నీవు నాలాగ కనిపిస్తున్నావు.'' అంది నవ్వు ముఖంతో.

''డీజిల్ ఇంజన్ పొగేపొగ. వచ్చేది హైద్రాబాదునుండి కదా? అందుకె ఈ రంగు! మొన్న సికింద్రాబాదులో ఓ ఇంటిమీద వాలినపుడు ఆ ఇంటి ఇల్లాలు తన భర్తతో ''ఏమండి ఇకనుండి మీరు రంగు బట్టలేసుకొను క్కొండి. తెల్లవి ఓ బంగిన మురికిపోవటం లేదు. ఒక్కపూటకే మాస్తు న్నయి'' అని గుర్తుచేసింది.

''అద్దైతె నిజమే.'' అంది కాకి.

''నిజమో అబద్ధమో నీరంగుకు డోకాలేదు.'' అంది పిచ్చుక.

పక్కన్నె కొంత దూరంలో వున్న బోరు పంపు వైపు చూస్తు, అప్పుడె ప్రయాణి కులు నీళ్లు తాగి వెళ్లి నట్టుంది. దాని పాదుగంటలో



నీరు కనిపించగానె వెళ్లి, ఆ నీటిలో తన రెక్కలను టపటపలాడిస్తు కిచకిచమంది పిచ్చుక. ఆ శబ్దానికి మరికొన్ని పిచ్చుకలొచ్చి వాలినయి. కాకి బోరు హాండిల్‌మీద వాలి పంపు చివరన రాలుతున్న నీటి చుక్కలను తాగుతున్నది.

ఈ లోపు ఓ పిల్లవాడు నీళ్లకోసం రాగానె రెండు పక్షులు ఎగిరి వేములకొండ బాట పట్టినయి. అక్కడ ఉన్న కొండను చూస్తు దీన్ని ఎక్కడం దిగడం ఎంత కష్టం అనుకుంటు కాకి ''ఇక్కడ భూపోరాటమప్పుడు చీకటోళ్లు వుండేది.'' అంది కాకి.

''ఇప్పటికీ ఇక్కడ అన్నలు తలదాచుకుంటరట. ఆమధ్య ఓ ఎన్‌కౌంటర్ కూడ అయిందట. రేడియో వార్తల్లో విన్న'' అంది పిచ్చుక, ఏదో రహస్యం చెప్పి నట్లు.

''అటు చూడు ఏదో తిర్నాలు. ఇక్కడ కూడ ఓ గుడి వుంది.'' అంది పిచ్చుక మళ్లీతానె.

''మనుషులు సరదాగా కలుసుకునేది ఈలాంటి తిర్నాలలోనె మరి.'' అంది కాకి.

''అంతెనంటావా?'' అంది పిచ్చుక.

''అనేదేముంది చూడరాదు. కనిపిస్తలే ఆ గుసగుసలు, ఆ పగలబడినవ్వటాలు. ఆ కోనేరు వైపు చూడు. అందులో ఆడమగ అరమరికలు లేకుండా ఆనందంతో మునిగితేలుతున్నరు.'' అంది పిచ్చుక నవ్వుముఖంతో చూస్తు.

''వీళ్లకు ఇళ్లు ఇరకటమ్మై అడవిలో హాయిగ వుండెటట్టుంది.'' అంది కాకి.

''ఈ మనుషులు మనల అంటరుగాని, చేసెవన్ని వాయివరుసలు లేని పనులే! మొన్న సిటిలో నీవు మాంసం కొట్టువైపు పోయినవు చూడు, అప్పుడు నేనో ఇంటి కిటికిలో కూర్చున్న. ఆ ఇంట్లో భార్యభర్తలు పోట్లాడుకుంటున్నరు.'' వీరు చూడడానికి రూపం మనిషిది గుణం మాత్రం జంతువుది. కాన్పుసమయంలో సహాయానికని అమ్మోళ్ళ చెల్లెను పంపిస్తే దానిని గుంజితివి. అది చిచ్చర పిడుగు కనుక నీకు సరియైన బుద్ధి చెప్పింది కాబట్టి సరిపోయె, అదే అమాయకురాలు అయితే మోసపోయేదే కదా! మరదలు అంటె ఓ చెల్లెలు లాంటిది. అట్లాటి ఆలోచన ఎట్టా వస్తదో అర్థం కాకుండా వుంది.'' అంటూ భర్తను చీదరించుకుంది.''

''ఇక చాలిస్తవా అందర్కి చెప్పొస్తవా?'' ఏదో పామును మింగినట్టు ఊస్తు అన్నడు. అతని మనస్సులో ఏముందో కాని ముఖాన మాత్రం రక్తం చుక్కలేదు. పాపం మరదలు ఏడుస్తు నిలుచుంది. ఈ మనుషులు కట్టుబాట్లు ఎందుకు పెట్టకుంటరో, వాటిని ఎందుకు తప్పుతుంటారో అర్థంకాదు. వాళ్ల కంటె పశువులే నయం. కట్టుబాట్లులేవు. తప్పటాలు లేవు.'' అంది కాకి.

''అవి ఎదకొచ్చినపుడె కలుస్తయి. మనుషుల్లాగ ఎప్పుడు పడితె అప్పుడు జత కట్టవు. అటుచూడు. వాళ్లు నరికిన ఆ నేల మొద్దులను చెక్కలను బండ్లను ఎత్తుతున్నరు.'' అంది కాకి.

''మరి ఆ కాకి డ్రెస్ వాళ్లేంది? బండిని కదలనీయటం లేదు. ఏమోమో అంటున్నరు.'' అంది కాకి మళ్లీ తానే.

''ఈ అడవి మీ అబ్బదా? చివరకి ఈ మొదళ్లనూ వదలరా?'' అంటు గుడ్లురుముతున్నరు. కాకీలు.

''ఈ నర్కేసిన మొదల్లు ఏం పనికొస్తయి, ఏదో పొయిలకని కొడుతున్నం.'' అంటున్నరు వాళ్లు.

''పొయిలకు టేకు మక్కలను పెడతాగ్ర'' కసిరింపుగ అన్నరు కాకిలు.''

''చెట్టును కొట్టనివ్వరుగ, అందుకని వొదిలేసిన మొదళ్లను చుట్టూర తవ్వి నర్కుంటున్నం.'' అన్నరు బండ్లవాళ్లు.

''అరె తల్లి పుట్టిల్లు మేనమామ ఊరని అందరికి తెలుసుర. మీరు ఈ ముక్కలను తీసుకెల్లి బండి ఆకులకని, పర్నీచర్‌కోసమని అమ్ముకుంటు డబ్బులు చేసుకునేది మేం చూస్తలేం. వాటిని తీసుకెళ్లేది వంటకోసం కానెకాదు. అయినా మికు కూడ గవర్నమెంటు వాళ్లు గ్యాస్ స్టౌవులు ఇచ్చింద్రు కదా. ఇక పొయ్యిలెక్కడివి పొయిల కట్టెలెక్కడివి. మాకు పాఠాలు నేర్పుతున్నరా. కొట్టిన కట్టెల్ని ఇక్కన్నె వదిలన్నపొండి లేదా హమ్య, హమ్య'' అంటు సౌండు చేసాడు. చేసేది లేక వాళ్ల చేతిలో కాగితాలు పెట్టినాకనే బండ్లు కదిలినయి.

''చీ, చీ, సిగ్గులేదు. అడుక్కొవడానికి, జీతాలు ఆపైన లంచాలు. అందుకే దేశం ఇట్లై పోతుంది.'' అనుకుంటు కదిలినయి.

''అదిగో కనిపించే బస్సు ఎక్కుదాం.'' అంటు ఎగిరినయి. అక్కడ బావి దగ్గర ఆగి కొన్ని నీళ్లు మింగి ఆగివున్న బస్‌మిద వాలినయి. కండక్టర్ 'వరంగల్ వరంగల్' అంటు అరుస్తువున్నడు. బస్ నడుస్తుంది. ఊళ్లు తక్కువ కనిపిస్తు అడవి ఎక్కువ కనిపిస్తుంది. అంత దుబ్బ భూములు. అంత దుమ్మే దుమ్ము. బస్ నడిచే డాంబర్ రోడ్ రోడ్డుమిద మంచు పేరినట్టు దుమ్ము పేర్కొని వుంది. బస్ వేగానికి లేచిన ఆ దుమ్మును భరించలేక వరంగల్ చేరకముందె ప్రక్కకు పోయినయి.

అక్కడ ఓ స్థూప ఆవిష్కరణ బహిరంగసభ జరుగుతూ వుంది. నగరం నుండి పాటగాళ్లు ఆటగాళ్లు వచ్చి ఆడుతు పాడుతు వున్నరు. మధ్య మధ్య వాళ్లు ప్రభుత్వాన్ని, పోలీసులను విమర్శిస్తున్నరు. జనం చప్పట్లు కొడుతున్నరు. కెమెరాలు క్లిక్‌మంటున్నయి. ''వాటిల్లో పడకుండ మనం తప్పించుకోవాలి. లేకపోతే ఈ పోలీసోల్లు మనలగూడ అనుమానిస్తరు. 'మీ పక్షులు సంగతి మాకు తెలియందా, వెనకట పావురాలు వార్తలను మోయలేదా' అంటరు పద.'' అంటూ తండాల వైపు మళ్లినయి.

''అనేదేముంది చూడరాదు. కనిపిస్తలే ఆ గుసగుసలు, ఆ పగలబడినవ్వటాలు. ఆ కోనేరు వైపు చూడు. అందులో ఆడమగ అరమరికలు లేకుండా ఆనందంతో మునిగి తేలుతున్నరు'' అంది పిచ్చుక నవ్వుముఖంతో చూస్తు.
''వీళ్లకు ఇళ్లు ఇరకటమ్మై అడవిలో హాయిగ వుండెటట్టుంది.'' అంది కాకి.

***

''ఆ తండలో పొగలేస్తుంది చూడు.'' అంది పిచ్చుక.

''అవును.'' అంటు ఆ తండాను చేరి ఓ సంద్ర చెట్టుకొమ్మన కూర్చున్నయి.

అక్కడంత మత్తువాసన వస్తుంది ఏందా అని చూస్తె వాకిల్లలో ఆరపోసిని ఇప్పపూలు కనిపించినయి. గుడిసెల వెనకాల రాళ్ల గోడల చాటున సార బట్టీలు. అందుకె అక్కడ ఆ పొగ, ఆ మత్తు వాసన!

పోలీసు జీపొచ్చి ఆ తండాలో ఆగింది. ఉరుకులు పరుగులు. కాగుతున్న కాగులు పలుగుతున్నయి. సారంతా భూమ్మీద వరదలుగ పారుతుంది. ఏడుపులు బతిమాలాడులు!

''సారా కాయెద్దని ఎన్నిసార్లు చెప్పినం మీకు. నడవండి జీపులు ఎక్కండి.'' అంటున్నపుడు ఆప్కారి ఇన్స్‌పెక్టర్, జవానులు అందర్ని జీపు వైపు నెట్టుకపోతువున్నరు.

''దొరవేం అమ్ముకునేటందుకు కాదు. తాగడానికె'' అన్నడు వనవాసుడు.

''దేనికని కాదు. సారే కాయెొద్దు అంతె.'' అన్నడు ఇన్స్‌పెక్టర్ గుడ్లురుముతూ.


''మీరు ఉన్నమహరాజులు బ్రాంది, విస్కీ కొనుక్కొని తాగుతరు. మాకవి దొరకవు, మా దగ్గర డబ్బులుండవు. ఏదో ఈ పూవును వుడికిచ్చుకుని దాని కషాయాన్ని తాగి పనిచేసిన వొల్లు అలసటను తగ్గించుకుంటం.'' అన్నడు తండ పెద్ద.

ఆమాట ఇన్స్‌పెక్టర్‌కు నిలేసినట్టనిపించింది. 'అలవకుండ తమలాంటి ఉద్యోగులు సీసాల కొద్ది తాగి తందనాలు ఆడంగా కష్టజీవులు తాగితె ఏం?'' అని మనస్సు అడుగుతుంటె దానిని నోరు మూసాడు. ''ఆపూవు ఎవడబ్బ సొమ్మనుకున్నర్ర'' అంటు కళ్లు పద్దవి చేస్తూ అడిగిం ు.

'మరినీ అబ్బసొ, ్మ' అని అడగాలనిపించింది తండ పెద్దకు. కాని ( పగలేని అడవి బతుకులు.

''కాయలు పండ్ల కర్రలు దొంగిలిస్తనే వుంటిరి ఇంకా మిదంగ ఈ సార కాచుడేందిర్ర.'' పదండి ఓసారి జైలును చూసొద్దురు.'' అంటు జీపువైపు నెట్టుకపొయిండు. తతంగాన్ని చూస్తున్న తండాలోని కుక్కలు గుర్రుమని గునుస్తున్నయి.

తండా పెద్దకు ఎనబది ఏండ్లు. ఎదురుతిరిగి ''ఏందండి పడనూకుతురా ఏంది? ఈ కాచుడు ఈ తాగుడు ఈనాటిది కాదు తరతరాలనుండి వొస్తు వుంది. నిజాంకాలంలో కూడ మాకు ఈ హక్కు వుండె.'' అంటు నెట్టడం వల్ల తూలి తన చేతికర్ర సహాయంతో నిలదొక్కుకున్నడు. అది చూసి తండా జనమంతా తిరగబడ్డరు. అప్కారివాళ్లు కాస్త వెనక్కు తగ్గి నిలుచున్నరు. ఈలోపల కోడిపుంజులు




జీపులోకి, నోట్లు జేబుల్లోకి చేరినయి. జీపు తండాను దాటి రోడ్డువైపు పరుగెత్తింది.

''చూసినవు గద ఇక్కడా లంచమే.'' అంది పిచ్చుక.

''పల్లెలో పనులు కావాలంటె లంచం! పట్నాల లంచం, అడవిలోకూడ లంచం ఇక లేనిదెక్కడో.'' అంది కాకి.

''కాకి గోలని పేరుపోయింది గాని నీవనేవన్నీ నిజమే. నాకూ అర్థంకాదు. ఎవరి భూమి కాని రాళ్ల బోళ్లలోని చెట్లకు, చెట్ల కాయలకు, అకరికి చింత చిగురుకు గూడ ప్రభుత్వపు పన్నుంటె ఎట్లా. అడవిలో పుట్టిపెరిగిన పక్షిని పట్టొద్దాయె! జీవరాసులను కొట్టొద్దాయే ఎట్లా? తినడానికి తాగడానికి కుదురదంటే ఎట్లా? పెద్దోల్లంతా దేశసంపదను టెండర్ల పేరుతో, వేలం పాటల్లో దోచుకోవచ్చు, దాచుకోవచ్చు అడవిలో పుట్టి పెరిగిన అడవి మనుషులు అడవి జంతువులను తినొద్దు. అడవి పూలరసాన్ని తాగొద్దా.'' అంది పిచ్చుక అదోమాదిరి ఆవేశంతో.

''పిట్టకొంచెం కూత ఘనమని అందుకే అంటరు. ఏంచెప్పితివే! ఉన్నమాట అంటె ఊరచ్చి రాదని తెలుసుగా?'' అంది కాకి.

''అందుకే కదా అడవికొచ్చి ంది.'' అంది పిచ్చుక.

''అది సరేగాని అటు చూ ప. ఆడవాళ్ళు ఎండు పుల్లలేరుకుంటుంటె ఆ కాకి ఒ ట్టలోల్లు నెట్టుకపోతున్నరు.'' అంది కాకి.

''నెట్టుకపోతున్నరు అంతే ఇంకా లోపలికిపోతె గుంజేటోల్లను చూస్తం.'' అంది పిచ్చుక.

''ఎటుపోదాం అటుపోతే గోదావరి కనిపిస్తది. దాని నీటికోసం జరిగే వాదోపవాదాలు గుర్తొచ్చి అది ఈ తెలంగాణా నుండి పారుతున్నా ఇక్కడి వాళ్లకు లాభంలేదు సుమా! దానికి ఆనకట్టలు కట్టి ఆ నీటిని తెంగాణ జిల్లాలకు పారించాలన్న ప్రతిపాదన ప్రతిపాదనగానె మిగిలిపోయిందట.'' అంది కాకి.

''అందుకే గదా ప్రత్యేక తెలంగాణ కావాలనేది'' అంది పిచ్చుక.

''ఇంతకుముందు ఈ వాదన వచ్చిపోయింది. చెన్నారెడ్డి, మల్లిఖార్జున్‌కు పదవులు రాగానే మళ్లి పెదవి విప్పితె అంత ఒట్టు.''

''మనం వరంగల్‌వైపు వెలితె మస్తు రైల్లు, అక్కడికిపోయినంక ఆలోచిద్దాం'' అంది పిచ్చుక.

అక్కడినుండి ఎగిరి వరంగల్ రైలు స్టేషన్‌లో వున్న మంచినీళ్ల నల్లాల దగ్గర ఆగి నీళ్లు తాగినయి.

ఎదురుగా ఓ పిల్లవాని చేతిలోని మక్క బుట్టనే చూస్తు వుంది కాకి. అది చూసిన పిచ్చుక కిచకిచ నవ్వి ''వాడు దానిని ఎప్డు పారేయాలి. రైలున్నది పద. అంటు బోగీలు ఆగేచోటుకు చేరినయి. ఈలోపల తమిళనాడు వెళ్లెరైలు రానే వచ్చింది కాని అది విద్యుత్‌తో నడిచెరైలు కాసేపు నోళ్లు తెరిచి చూసి ఎక్కడ కూర్చుందాం అన్నట్టు తల తిప్పింది కాకి.

''పైన కూర్చుంటె అపాయం. ముందు ఇంజన్ చప్పుడు. వెనక జండా ఊపేమనిషి వుండె చివర డబ్బాపై కూర్చుందాం ఏ ప్రమాదం వుండదు.'' అంది పిచ్చుక.

వెళ్లి చివర డబ్బాపై కూర్చున్నయి. రైలు కూతేస్తు కదిలింది.

****

మరునాడు తమిళనాడు అడవి చేరినయి. అక్కడి చెట్లు చేమలు బాగ ఏపుగా పెరిగి దట్టంగా వున్నయి. పొదలు కదిలినట్లు అనిపించగా ''నా నాలిక ఎందుకో పిడచకట్టుకపోతుంది వీరప్పన్ ఉండేది ఈ అడవే కదా? అటు చూడు.'' అని చూపించింది పిచ్చుక.

చురుకైన చూపులు. భుజాన మర తుపాకితో గద్దలాగ అటు ఇటు చూస్తు చెట్ల చేమల మధ్యన తిరుగాడే ఆ మనిషికి బుర్రమీసాలు మొలిచినట్టు కాక అతికిచ్చినట్లున్న వీరప్పన్ గుర్తొచ్చి తడారుతున్న నాలికను బయటికి లోపలికి అంటూ కళ్లు తిరగగా భయంతో కావుకావుమని అరిచింది.

ఆ అరుపుకు అక్కడి కాకి ఓటి వచ్చి ఎదురుగా వాలి అరిచింది. ఆ కాకి అరుపులో ఓ యాస వుంది.

''నీ అరుపు నా అరుపు లాగలేదే?'' అని అడిగింది.

''నేను అరవకాకిని.'' అంది.

''మరి నా యాస నీకెట్ల అర్థమైంది.'' అడిగింది తెలుగుకాకి.

''నాకు తెలుగు యాస తెలుసు.'' అంది.

''మొదట నన్ను తెలుగు యాసలో ఎందుకు పలకరించలేదు.'' అని అడిగింది.

''ఇక్కడ మనుషులు తెలుగు తెలిసినా అరవమే మాట్లాడరు. మనుషులే మాట్లాడంగ, నేనెందుకు మాట్లాడగూడదు.'' అంది తమిళకాకి. ఆంధ్ర కాకి నోరు విప్పలేదు.

పిచ్చుక ఎందుకో కిచకిచ మని నవ్వింది.

''ఎందుకు నవ్వుతున్నవు?'' అంది ఆంధ్రకాకి.

''తెలుగోని తెలివితక్కువతనానికి.'' అంది పిచ్చుక.

''పొదలు కదిలినవైపు చూస్తు వీరప్పన్ కదా? అంతా లావులేడు పెద్ద పొడగరికాదు.'' అంది ఆంధ్ర కాకి.

''కాకున్న రెండు రాష్ట్రాలను గడగడలాడించిండు. ఎందరినో పొట్టన పెట్టుకుండు. మంచిమనిషిగా మార్చాలని దగ్గరకి వచ్చిన ఓ అటవీ అధికారిని నిర్థాక్షిణ్యంగా హతమార్చిండు. వీరప్పన్ గురించె అని గ్రహించిన తమిళ కాకి అంది.

''ఒక్కరిద్దరినే కాదు వందలమందిని వెనక ముందు చూడకుండా కాల్చేసిండు. వీనివల్లా ఎన్ని కుటుంబాలు ముండమోసినయో! ఎంత అడవి సంపదను అమ్ముకున్నడో. ఎర్ర చందనాన్ని, ఏనుగు దంతాలను స్మగ్లింగ్ చూస్తూ కోట్లు గడిస్తు అడ్డొచ్చినవాళ్లను హతమారుస్తూ... ఓ ముప్పయ్యైదేండ్లపాటు తన ఇష్టారాజ్యాన్ని ఏలిండు'' అంది తమిళ కాకి.

ఆ మూడు రోజులు అడవినంతా తిప్పి చూపించింది.

''వానికి చెట్టు పుట్టలన్ని తెలుసు. చెట్ల ఆకుల కదలికలను ప్రకృతిలో వచ్చే మార్పులను పసికట్టే వాడట.'' అంది పిచ్చుక.

''అంతెకాదు. పక్షుల అరుపులను గూడగమనిస్తూ వుంటడట. అందుకే మనం చిన్నగా మాట్లాడుకోవాలి. ఎంతో దూరంనుంచి తన గూర్చి ఎవరు ఓం మాట్లాడుతున్నది తెలిపె యంత్రాలున్నవట సుమా.'' అంది ఆంధ్రకాకి.

''వాడు ఇప్పుడు లేడు గద. నిన్ననే కదా అతన్ని కాల్చి చంపారు.'' అంది తమిళ కాకి.

''నిజమా?'' అని అడిగింది ఆంధ్రకాకి.

''ఇకనుండి అడవి అంతా ప్రశాంతంగా వుంటుంది. మనం హాయిగా తిరుగొచ్చు.'' అంది పిచ్చుక.

''నీవు ఇంతకు ఎప్పుడు బయలుదేరినవు.'' అని అడిగింది తమిళకాకి.

''నక్సల్స్ నల్లమల అడవి చేరుకున్న రోజే.'' అంది ఆంధ్రకాకి.

''మళ్లీ నక్సల్స్ అడవిలోకి వచ్చారా?'' అని అడిగింది తమిళకాకి.

''చర్చలు విఫలమైనయట. తుపాకందుకుని అడవిదారి పట్టిండ్రు. మిగులు భూమిని పేదలకు పంచడానికి సిద్దంకాండని ప్రభుత్వానికి చెప్పా

చ్చారు. ఒకవేళ ప్రభుత్వం పంచకపోతే తామె పంచుతామని ఎచ్చరిక కూడ చేసింద్రు.'' అంది తమిళకాకి.

''అట్లనా నేను చర్చలప్పుడె చెప్పిన. ఈ చర్చలు తెగేవి కావు. ముడిపడేవి కావని..'' అంది పిచ్చుక.

***

''ఇంతకు మిరెందుకొచ్చినట్టు..'' అని అడిగింది తమిళ కాకి.

''నగరాలు ఊపిరాడనిస్తలేవు. అందుకని'' అంది పిచ్చుక.

''అడవి కూడ ఆందోళనగానే వుంది.'' అంది తమిళ పిచ్చుక.

''చెన్నై మరీ ఆందోళనగా వుంది. ఈరోజు వార్తలు విన్నరా?'' అడిగింది కాకి.

''లేదు.'' అన్నట్టు చేసినయి.

''అయ్యో, ఒకప్పుడు కథ కంచికి మనం ఇంటికి అనె సామెత వుండె. ఇప్పుడది వుల్టాపల్టా అయ్యింది.'' అంది.

''ఎట్లా'' అడిగింది పిచ్చుక.

''కంచిస్వామి జైలుపాలు అయిన కథ జనం పాలు'' అంది తమిళకాకి.

''అంటె''

''ఆయనను అరెస్ట్ చేసిరి. ఏదో హత్యకేసులో ఇరుక్కుండట.''

''ఆయన హత్య ఎందుకు చెసె.'' అడిగింది పిచ్చుక.

''ఆయన చేయలేదు. చేయించిండు.'' అంది తమిళకాకి.

''ఎందుకో..''

''ప్రపంచ యుద్ధాలు ఎందుకొచ్చినయి. ఇక్కడ అట్టనె కాంతం, కనకం కోసం..'' అంది నవ్వు ముఖంతో తమిళ కాకి.

''స్వామి సరదాలు తీర్చడానికి ఒకామె వుండట. ఆమె కోసం మఠంలోని బంగారాన్ని దొంగిలించాడట. ఆమె మఠానికొచ్చి రోజు శృంగార ఆసనాలు వేసి వెళ్లేదట. ఒకవేళ రాకుంటె రమ్మని పిలిచేదట. శృంగారపు ముచ్చట్లు చెప్పుకునె వాళ్లట. ఎప్పటినుండో సాగుతు వుందట'' అంది మళ్లీ తానే.

''ఏంసాములో..వేశమేమో సన్యాసిది. మన స్సేమో మగువలమీద.'' అంది పిచ్చుక.

''అవునూ ఒక్కొక్కడో హంతకుడు. సాములెట్ల అవుతరు?'' అంది ఆంధ్ర కాకి.

''ఆడమగ వంటి మిదగుడ్డలు లేకుండా వుండె ఆశ్రమం ఉత్తరాన ఉండటగ.'' అంది తమిళకాకి.

''అవునట. ఆ ఆశ్రమంలో అందరు బరిబత్తలనే వుంటరట.'' అంది ఆంధ్ర కాకి.

''అయితె సామిని అరెస్టు చేసారన్నమాట'' అంది పిచ్చుక.

''ఒక్కసామినేమిటి, ఆమెని గూడ, అంతేకాదు ఆ మాయ నాటకంలో పాలుపంచుకున్న అందరి కోసం గాలిస్తున్నరట. కొందరు దొరికారు. మరి కొందరి కోసం వారంటీ గాలిస్తున్నరు. ఏం జరుగుద్దో చూడాలి.'' అంది తమిళ కాకి.

''అవును...పుట్టపర్తిలోకూడ హత్యలు జరుగుతునే ఉంటయటగ ఈ సాములు చెప్పేది ప్రేమ-శాంతి. చేసేదేమో అపరాదాలు, హత్యలు. ఈ పిచ్చి జనమేమో వాళ్లకు భజనలు చేస్తుంటరు.'' అంది పిచ్చుక.

''ఒక్క భజనలేంటి జనంతోపాటు ప్రధానులు, రాష్ట్రపతులు పాదాభివందనం చేసేది వినలేదా.'' అంది ఆంధ్రకాకి.

''అద్దైతే మరీ గోరం! ఇంకా విడ్డూరం ఏమిటంటే విభూతిని నలిపి బంగారి గొలుసులను, స్విజ్ వాచ్‌లను సృష్టించి భక్తులకు ఇస్తడట'' అంది పిచ్చుక.

అవునట అని తలలూపినయి కాకులు.

''ఇక్కడ మాత్రం చెప్పుకోతగ్గది. ఓ పెద్ద హాస్పిటల్ కట్టించిండట.'' అంది ఆంధ్రకాకి.

''ఆయన తాకితే రోగాలు పోతాయి అంట. మరి హాస్పిటల్ ఎందుకు కట్టించె'' అని అడిగింది తమిళ కాకి.

''ఇంకో విషయం తెలుసా మీకు ఆ మధ్య ఆయన సోదరుని ఆరోగ్యం బాగలేక హాస్పిటల్లో చేరిపించాడట.'' అంటు కిచకిచ నవ్వింది పిచ్చుక.

''పిచ్చుక గార్కి బోర్ వచ్చినట్టుంది. ఇక వెలతాం అంటు.'' తమిళకాకి రెప్పలు టపటపమని ఆడించింది.

''పోదువుగాని ఆగు.'' అంది ఆంధ్రకాకి.

''చెప్పు'' అంటు ఓసారి కాలితో తన ముక్కును తడ్చుకుని దూరంగా వున్న ఓ ఇంటివైపు చూస్తు ''అడవిలో ఇల్లా'' అంది ఆంధ్రకాకి.

''అది ఇల్లుకాదు. గెస్ట్ హౌజ్.'' అంది తమిళ కాకి.

''చీరెలు, రవికెలు బ్రాలు ఆరేసివుంటెనూ..''

''వుంటుంటయిలే. అప్పుడప్పుడు ఫారెస్ట్ కాంట్రాక్టర్లు వచ్చి బస చేస్తుంటరు.''

''అంటె సతీ సమేతంగానా?'' అడిగింది.

''సతా- ఏమన్ననా. ముండల ముఠాకోర్లు, ఆఫీసర్లకు గాజుల చప్పుడు గ్లాసులు చప్పుళ్లు విని పించి పనిచేయించుకుంటరులే.'' అంది తమిళ కాకి.

''ఎటుచూసిన అయోమయంగా వుంది ఎటువెళ్లాలంట.'' అంది పిచ్చుక.

''మనుషులున్న ప్రతిచోట గొడవలే వున్నయిగద ఎటు వెలుతరు. శ్రీలంక వెలితె అక్కడ కాల్పులు, మందు పాతర్లు, బాంబులేనాయె అక్కడ ప్రశాంతత ఎక్కడిది?'' అంది తమిళ కాకి. ఆంధ్రకాకి, పిచ్చుక ఆలోచనల్లోకి వెళ్లినయి. ''మిరె ఆలోచించుకోండి. నాకు పనుంది వస్త. వీరప్పన్ అనుచరులు కొందరు తమ తమ ఇండ్లకు పోతు వున్నరు. నేను ముందుగానె వాళ్ల ఇండ్లమిద వాలి అరచి సమాచారం అందివ్వాలి.'' అంది తమిళకాకి.

'' ఓసి ఇక్కడ కూడా వుందా ఆ నమ్మకం?'' అని అడిగింది పిచ్చుక నవ్వుముఖంతో.

'' ఎందుకుండదు. ఇక్కడ మనుషులు లేరా?''

''అవునులె ఇక్కడ మరీ ఎక్కువని విన్నాను. ఇక్కన్నే కథా సినిమా నటికి దేవాలయాన్ని కట్టించింది.'' అంది పిచ్చుక.

''ఏం చేస్తాం వెర్రి జనం.''

''పెరియార్ రామస్వామి ఎంత మొత్తుకున్న ఆయన మాటలు ఎవరు విన్నట్టు లేదు.'' అంది పిచ్చుక.

''మంచి మాటలు ఎవరు వింటరు?'' అంది ఆంధ్రకాకి.

''ఏదైనా అవసరం పడితె పిలవండి.'' అంటు తమిళ కాకి ఎగిరిపోయింది.

కాకి, పిచ్చుక సముద్రం వైపు చూస్తూ ఉండిపోయినయి. ఓడలు ఒడ్డు చేరుతున్నాయి.

కదిలె అలలను చూస్తూ ఆలోచనలో పడ్డయి పక్షులు.

★



## కార్న్‌టోస్ట్

*6*-బ్రెడ్ స్లయిస్‌లు, అరకప్పు-వైట్‌సాస్, అరకప్పుమొక్క జొన్న తురుము, ఒకచెంచా మిరియం పొడి, మూడు టేబుల్‌స్పూన్ల- తురిమిన జున్ను, టమోటా సాస్, ఉప్పు- తగినంత వైట్‌సాస్‌లో తురిమిన మొక్కజొన్న, ఉప్పు, మిరియం కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్రెడ్ ముక్కలకు ఒకవైపున్నే రాసి, పైన తురిమిన జున్ను జల్లి, ఒకమోస్తరు స్థాయిలో బేక్ చేయాలి. జున్ను కరిగి బేక్‌అయిన కార్న్‌టోస్ట్ నోరూరిస్తుంది. కొత్తరుచులు కోరుతుంది.